# కీర్తన 12

ప్రధానగాయకునికి. అష్టమశ్రుతిమీద పాడదగినది. దావీదు కీర్తన.

యెహోవా నన్ను రక్షింపుము, భక్తిగలవారులేకపోయిరి. విశ్వాసులు నరులలో నుండకుండ
గతించిపోయిరి
2 అందరు ఒకరితో నొకరు అబద్ధములాడుదురు. మోసకరమైన మనస్సుగలవారై ఇచ్చకములాడు
పెదవులతో పలుకుదురు
3 యెహోవా ఇచ్చకములాడు పెదవులన్నిటిని బింకములాడు నాలుకలన్నిటిని కోసివేయును
4 – మా నాలుకలచేత మేము సాధించెదము మా పెదవులు మావి, మాకు ప్రభువు ఎవడని
వారనుకొందురు
5 – బాధపడువారికి చేయబడిన బలాత్కారమును బట్టియు, దరిద్రుల నిట్టూర్పులనుబట్టియు నేనిప్పుడే
లేచెదను రక్షణను కోరుకొనువారికి నేను రక్షణ కలుగజేసెదను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు
6 యెహోవా మాటలు పవిత్రమైనవి. అవి మట్టిమూసలో ఏడు మారులు కరగి ఊదిన వెండియంత
పవిత్రములు
7 యెహోవా, నీవు దరిద్రులను కాపాడెదవు. ఈ తరమువారి చేతిలోనుండి వారిని నిత్యము రక్షించెదవు
8 నరులలో నీచవర్తన ప్రబలమైనప్పుడు దుష్టులు గర్విష్ఠులై నలుదిక్కుల తిరుగులాడుదురు

# Psalms 12

To the chief Musician upon Sheminith, A Psalm of David.

1 Help, LORD; for the godly man ceaseth; for the faithful fail from among the children of men.

2 They speak vanity every one with his neighbour: with flattering lips and with a double heart do they speak.

3 The LORD shall cut off all flattering lips, and the tongue that speaketh proud things:

4 Who have said, With our tongue will we prevail; our lips are our own: who is lord over us?

5 For the oppression of the poor, for the sighing of the needy, now will I arise, saith the LORD; I will set him in safety from him that puffeth at him.

6 The words of the LORD are pure words: as silver tried in a furnace of earth, purified seven times.

7 Thou shalt keep them, O LORD, thou shalt preserve them from this generation for ever.

8 The wicked walk on every side, when the vilest men are exalted.